గెలిపిస్తే మరింత అభివృద్ధి





గుల్‌మొహర్‌పార్కు కాలనీ, నేతాజీనగర్‌లో ఎమ్మెల్యే గాంధీకి హారతి ఇస్తున్న మహిళ

- బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ
- గేటెడ్ కమ్యూనిటీలలో ప్రచారం

శేరిలింగంపల్లి/రాయదుర్గం: మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి గచ్చిబౌలి డివిజన్‌లోని హుడాకాలనీ, అపర్ణా సరోవర్, అపర్ణాజెనిత్, అపర్ణా సైబర్ కమ్యూన్, అపర్ణా సైబర్‌జోన్, డైమండ్ హైట్స్, సైబర్ ఎన్‌క్లేవ్, నవోదయకాలనీ, సాయినగర్‌వంటి గేటెడ్ కమ్యూనిటీలలో ఆదివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో తొమ్మిదిన్నరేళ్లలో రూ.9వేల కోట్లతో చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి శేరిలింగంపల్లిని నగరంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం గాంధీ, సాయిబాబాను వారు ఘనంగా సత్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, గణేష్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

గుల్‌మొహర్‌పార్కు, నేతాజీనగర్ కాలనీలలో..

గచ్చిబౌలి డివిజన్‌లోని గుల్‌మొహర్‌పార్కు, నేతాజీనగర్ కాలనీలలో గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ తమకు పోటీ కాదన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడ్డామన్నారు.

మూడోసారి గెలిపించండి..

మియాపూర్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ కోరారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్, సీబీఆర్ ఎస్టేట్ కాలనీవాసులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలుగా 9వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని, ముచ్చటగా మూడోసారి గెలిపించి అవకాశమిస్తే నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నాయకులు మువ్వా సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల బైక్ ర్యాలీ..

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కార్పొరేటర్లు, మహిళా కార్యకర్తలు ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ కుమార్తె ప్రణీత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ మియాపూర్ మెట్రో స్టేషన్ మీదుగా ఆల్విన్ కాలనీ చౌరస్తా, మదీనాగూడ, గంగారం, చందానగర్, బీహెచ్‌ఈఎల్ వరకు తిరిగి జాతీయ రహదారిపై మియాపూర్ వరకు సాగింది. అనంతరం మహిళలు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ మహిళ పక్షపాతి అని కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, రోజాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి డివిజన్ గేటెడ్ కమ్యూనిటీలో..



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, సాయిబాబా

రేపు నిధి ఆప్కే నిఖత్

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయం ఆధ్వర్యంలో నిధి ఆప్కే నిఖత్ నిర్వహించనున్నట్లు పీఎఫ్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రంగారెడ్డి జిల్లాకు చెందిన ఖాతాదారులు మూసాపేటలోని పంచశీల స్కూలులో, మేడ్చల్ జిల్లాకు చెందిన ఖాతాదారులు కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని బస్ టెర్మినల్‌లోని రెండో అంతస్థులోని పీఎఫ్ కార్యాలయంలో ఉంటుందని తెలిపారు. ఖాతాదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవడమే కాక సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. కూకట్‌పల్లి, మియాపూర్, లింగంపల్లి, బీహెచ్‌ఈఎల్, జీడిమెట్ల, సనత్‌నగర ఖాతాదారులు పాల్గొనవచ్చన్నారు.

8వ బెటాలియన్‌లో రాజ్యాంగ దినోత్సవం



గచ్చిబౌలి: కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని, పరిపూర్ణమైన విశ్వాసాన్ని కలిగి ఉంటామని అదనపు కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ పౌరులంతా క్రమశిక్షణ, వినయ పూర్వకంగా ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అపర్ణా సైబర్‌జోన్‌లో ఆకట్టుకున్న ఆర్ట్ గ్యాలరీ

శేరిలింగంపల్లి: అనుగ్రుజా ఆర్ట్స్ స్టూడియో ఆధ్వర్యంలో అపర్ణా సైబర్‌జోన్‌లో ఏర్పాటు చేసిన ఆర్ట్‌గ్యాలరీని డీసీపీ శిల్పవల్లి ప్రారంభించారు. చిన్నారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అవసరమన్నారు. చిన్నారులు ముఖ్యంగా ఆర్ట్ పట్ల ఆసక్తి కనబరిస్తే ఆ రంగంలో రాణించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ఆర్ట్ సంస్థలు ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తే చిన్నారులకు వేదికలాగా ఉపయోగపడుతుందన్నారు. 69 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు శిల్పి శేషబ్రహ్మం, అమృత ఫౌండేషన్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ దేవికారాణి, డాక్టర్ ప్రియ, తిరుమల ప్రసూన మురళి, స్టూడెంట్ కౌన్సిలర్ పద్మారాణి పాల్గొన్నారు.

అలరించిన 'బ్రింగ్ యువర్ కిడ్స్ టు వర్క్ డే'



రాయదుర్గం: నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని ఏడీపీ ఇండియా ఐటీ సంస్థలో 'బ్రింగ్ యువర్ కిడ్స్ టు వర్క్ డే' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఐడీపీ సంస్థ అసోసియేట్లు, తమ పిల్లలతో కలిసి రావడంతో సందడిగా మారింది. ఈ కార్యక్రమాన్ని ఏడీపీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్, మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ వేములపల్లి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతకు విలువనిచ్చే వాతావరణంను ఏడీపీ విశ్వసిస్తుందన్నారు. అనంతరం చిన్నారులకు పలు రకాల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు.

బీఆర్‌ఎస్ పేదల పార్టీ కాదు.. పెద్దల పార్టీ

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్



గాలిదొడ్డిలో ప్రచారంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నాయకులు

హఫీజ్‌పేట్ : బీఆర్‌ఎస్ పార్టీ పేదల పార్టీ కాదు పెద్దల పార్టీ అని బీజేపీ ప్రచార కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్ యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసునని, వారి కష్టాలు తీర్చడానికి ప్రధాని నరేంద్రమోడీ సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి నిరుపేదకు డబుల్ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ భూములను ఎకరం రూ.100 కోట్లకు అమ్ముతున్నాడని, కానీ పేదలకు 60 గజాల స్థలం ఇవ్వడానికి చేతులు రావడం లేదన్నారు. బీజేపీ గెలిచాక మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని మహేష్ యాదవ్, నాగుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : శేరిలింగంపల్లిలో బీజేపీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని చేవెళ్ళ మాజీ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కొండాపూర్ డివిజన్ మై హోమ్ భుజ కమ్యూనిటీలో పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ చెప్పేదే చేస్తుంది, చేసేదే చెప్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీజేపీకే ఓటేయాలని సూచించారు. అందుబాటులో ఉండే వ్యక్తికి అవకాశం ఇస్తే అభివృద్ధి సాగుతుందన్నారు. అనంతరం స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వెస్టన్ ప్లాజాలో ప్రచారం..

రాయదుర్గంలోని వెస్టన్ ప్లాజా గేటెడ్ కమ్యూనిటీలో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. చేవెళ్ల పార్లమెంటు మాజీ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కమ్యూనిటీవాసులతో సమావేశమయ్యారు. రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే మీరు ఆశించిన మేర అభివృద్ధి చేసి చూపుతామన్నారు.

కార్పొరేటర్ ప్రచారం

శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ గాలిదొడ్డిలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రవికుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచితంగా విద్య, వైద్యం అందించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామన్నారు.

జీపీఆర్ఏ క్వార్టర్స్, వినాయక్‌నగర్‌లో..

జీపీఆర్ఏ క్వార్టర్స్, వినాయక్‌నగర్‌లో బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ నాయకులు డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మురళి, రవీందర్, దినేష్‌యాదవ్, విశ్వనాథ్, మహేష్, వెంకటేష్ ఇంటింటి ప్రచారం చేశారు. శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం

ఆల్విన్‌కాలనీ: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్‌యస్‌కు వేసినట్లేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ ఫేజ్ వన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు వెంకటస్వామిరెడ్డి, యాదవరెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రవికుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. భారత ప్రధాని మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలబెట్టారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ద్వారా సాధ్యమవుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు భిక్షపతియాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు.





రాహుల్‌గాంధీని కలిసిన హెచ్‌సీయూ బృందం



రాహుల్‌గాంధీకి ఓబీసీ డిక్లరేషన్‌ను అందిస్తున్న నాయకులు

రాయదుర్గం: కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని గచ్చిబౌలిలోని ఆలిండియా ఓబీసీ విద్యార్థుల అసోసియేషన్ బృందం నగరంలో ఆదివారం కలిసింది. ఏఐఓబీసీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం రాహుల్‌గాంధీని కలిసి 16 అంశాలతో కూడిన ఓబీసీ డిక్లరేషన్‌ను అందించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఏఐఓబీసీఎస్ఏ జాతీయ కార్యదర్శి సాయికిరణ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొండల్ లక్ష్మీనర్సయ్య, ప్రవీణ్‌రాజు, మురళీయాదవ్ పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్‌వైపే!





ప్రశాంత్‌నగర్ పార్కులో ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

గెలిపిస్తే సేవ చేస్తా.. పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

హఫీజ్‌పేట్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మై హోమ్ జువెల్‌లో రెసిడెన్షియల్ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల కోసం మ్యానిఫెస్టోను ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో మై హోమ్ జువెల్ కమిటీ సభ్యులు, రెసిడెన్షియల్‌వాసులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజన కార్యక్రమంలో..

గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ స్పష్టం చేశారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన భోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రజల స్పందన చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్ పార్కులో..

కొండాపూర్ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ పార్కులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొనే పథకాలను రూపొందించి అమలు చేస్తామన్నారు. శేరిలింగంపల్లిలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మియాపూర్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తమహబూబ్‌పేట గ్రామంలో ఆయన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలన్నారు.

గచ్చిబౌలి: ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, గెలిపిస్తే సేవ చేస్తానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నిర్వహించిన రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కొత్త గాలి వీస్తోందని కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎంతో మందికి ఉపాధినిచ్చిన బీహెచ్‌ఈఎల్ కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆరు గ్యారంటీలు, 7వ గ్యారంటీగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్య పాలనను అందిస్తారని అన్నారు. సోనియమ్మకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు ఓటర్లు కదిలి వచ్చి నవంబర్ 30న హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ సభ జోష్ నిచ్చింది.



మక్తమహబూబ్‌పేటలో ప్రచారం చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్



బొటానికల్ గార్డెన్‌లో పద్మశాలి సంఘం కార్తీక వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



మై హోమ్ జువెల్‌లో .. ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

ముగిసిన ఆరాధనోత్సవాలు



మాదాపూర్ : శిల్పారామంలో సిద్ధేంద్రయోగి ఆరాధనోత్సవాల ముగింపు కార్యక్రమంను డాక్టర్ శ్రీనివాస వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాలలో దాదాపుగా 250 మంది కళాకారులు పాల్గొన్నారు. కళింగ నర్తన తిల్లాన, నమో నమో, శివాష్టకం, భామాకలాపం, బాలగోపాల అంశాలను ప్రదర్శించారు. ప్రముఖ నాట్యకారులు శ్రీ కళాకృష్ణ, మిమిక్రి ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి విచ్చేసి కళాకారులకి జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరించారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు

బంజారాహిల్స్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఈవీఎంలు భద్రపర్చిన యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం డీఆర్ఎస్ సెంటర్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఆదివారం ఆయన డీఆర్సీ సెంటర్ల స్ట్రాంగ్‌రూమ్‌లతో పాటు పరిసర ప్రాంతాలను జూబ్లీహిల్స్ ఏసీపీ కట్టా హరి ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. రెండు రోజులుగా జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ పేపర్ లోడింగ్‌ను పూర్తి చేశారు. పూర్తి చేసిన ఈవీఎంలను మళ్లీ స్ట్రాంగ్‌రూమ్‌లలో పెట్టి ఆ గదులను సీల్‌చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వైపు ఎవరూ రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 29వ తేదీన స్ట్రాంగ్‌రూమ్‌లు తెరిచి నిర్దేశిత పోలింగ్ స్టేషన్లను ఈవీఎంలను సరఫరా చేసే కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.